## కలెక్టరేట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి

**-జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్**

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

అంతాయిపల్లి గ్రామ పరిధిలో జిల్లా నూతన కలెక్టరేట్ భవన నిర్మాణంలో ఎస్సీ,బిసిలు భూములు కోల్పోవటం జరిగిందని బాధితులకు న్యాయం చేయాలని మంత్రి మల్లారెడ్డిని జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, పలువురు బాధితులు కలిసి కోరారు. మంగళవారం మంత్రి నివాసంకు వారు వెళ్లి వినతిపత్రం అందజేశారు. అంతాయిపల్లిలోని సర్వేనెంబరు 87లో 52ఎకరాల 20గుంటల భూమి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణం కోసం ఎస్సీ,బిసిలకు చెందిన రైతుల భూములు తీసుకున్నారని, ఇంత వరకు బాధితులకు న్యాయం చేయలేని, డబుల్ బెడ్‌రూమ ఇండ్లు ఇవ్వాలని, గ్యాప్ ఏరియా సర్వేనెంబరు 133లో ఇళ్లస్థలాలకు కేటాయించాలని డిజి సాయిలుగౌడ్ కోరారు. దీనికి మంత్రి స్పందించి భూనిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# జాతీయ గీతం

## జనగణమనతో మారుమోగింది



ఘట్‌కేసర్ ఓఆర్ఆర్-బైపాస్ చౌరస్తాలో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, ఆగష్టు 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో మంగళవారం సాముహిక జాతీయ గీతాలాపన ఉత్సాహంగా జరిగింది. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు జనగణమన పాడి దేశభక్తిని చాటారు. హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారి (163)పై పదినిముషాల ముందుగా అంబులెన్సులను మినహాయించి పోలీసులు ట్రాఫిక్‌ను నిలిపివేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పలు పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో చౌరస్తాలకు చేరుకున్నారు. మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు భారీ జాతీయ పతాకాన్ని రహదారి మధ్యలో ప్రదర్శించి నినాదాలు చేశారు. సరిగ్గా ఉదయం 11:30 డిజే ద్వారా జాతీయగీతాన్ని మొదలు పెట్టగా అందరూ కలిసి జనగణమనను ఆలపించారు. పట్టణంలోని దుకాణాలు, హోటళ్లు, బ్యాంకులు, విద్యాసంస్థలు, కార్యాలయాల్లో అందరూ జాతీయ గీతాన్ని పాడారు. ఘట్‌కేసర్ సీఐ చంద్రబాబు, ట్రాఫిక్ విభాగం సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జడ్పీచైర్మన్ ఎం.శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, జడ్పీసీఈఓ బి.దేవసహాయం, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి, ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.పావని జంగయ్య యాదవ్, కమీషనర్ ఎన్.వసంత, ఎంపిడిఓ వై.అరుణ, నయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ పి.మాధవరెడ్డి, మేనేజర్ ఎం.అంజిరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కె.అంజిరెడ్డి, మాజీ ఎంపిపి బి.శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి కె.శోభారాణి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు వి.హనుమాన్, మండలశాఖ అధ్యక్షులు సిహెచ్.ప్రవీణ్‌రావు, మండల టిడిపి అధ్యక్షులు వి.సంజీవగౌడ్, మాజీ ఎంపిటిసిలు ఎన్.రమేశ్, కె.కరుణాకర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

### కీసరలో

**కీసర, ఆగష్టు 16, ప్రభాతవార్త:** కీసరలో మంగళవారం సాముహిక జనగణమన గీతాలాపాన ఘనంగా జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కీసర చౌరస్తాలో ఉదయం 11:30 గంటలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు సాముహికంగా జాతీయగీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా రోడ్డుపై పోలీసులు ట్రాఫిక్‌ను నిలిపివేయగా అందరూ జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ జనగణమన పాడారు. ఈకార్యక్రమంలో కీసర డివిజన్ ఆర్‌డిఓ రవి, ఎంపిపి ఇందిరలక్ష్మినారాయణ, ఎంపిడిఓ పద్మావతి, సర్పంచ్ మాధురి, ఎంపిటిసి నారాయణశర్మ, ఉపసర్పంచ్ లక్ష్మణ్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కీసర చౌరస్తాలో జరిగిన సాముహిక జనగణమన గీతాలాపానలో పాల్గొన్న ఆర్‌డిఓ రవి, ఎంపిడిఓ పద్మావతి తదితరులు



# కెసిఆర్ సభ సక్సెస్

**-భారీగా తరలివచ్చిన జనం**

**-వేద మంత్రోశ్చరణలతో నూతన కలెక్టరేట్ ప్రారంభించిన సిఎం కెసిఆర్**

**-కలెక్టర్ నిఖిలను కలెక్టర్ సీటులో కూర్చోబెట్టి ఆశీర్వచనం చేసిన సిఎం**

**వికారాబాద్/తాండూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త ః**

సీఎం కేసీఆర్ సభ విజయవంతం అయ్యింది. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి వద్ద నిర్వహించిన కేసీఆర్ బహిరంగ సభకు జిల్లాలోని కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. మంగళవారం మధ్యాహ్నం 3.18 గంటలకు సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్ ద్వారా చేరుకున్నారు. తదనంతరం హెలిప్యాడ్ వద్ద నుంచి పట్టణంలోని ఎల్ఐసీ ఆఫీసు ముందు ఉన్న లాలగూడ కాలనీ వద్ద నిర్మించి టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అక్కడి నుంచి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసానికి చేరుకుని తేనేటి విందు స్వీకరించారు. ఎమ్మెల్యే ఆనంద్ దంపతులు సీఎం కేసీఆర్‌కు జ్ఞాపికను అందజేశారు. అక్కడి నుంచి నూతనంగా నిర్మించిన కలెక్టర్ కార్యాయానికి చేరుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి వేధ మంత్రోశ్చరణల మధ్య కలెక్టర్ కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించారు. అన్ని మతాల మత పెద్దలతో సైతం ప్రార్థనలు చేయించి కలెక్టర్ కార్యాలయంలోకి సీఎం కేసీఆర్, మంత్రి సబితారెడ్డి, కలెక్టర్ నిఖిల నూతన కలెక్టరేట్‌లోకి అడుగుపెట్టారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య కలెక్టర్ నిఖిలను కలెక్టర్ సీటు లో కూర్చోబెట్టి ఆశీర్వచనం చేశారు. తదనంతరం కలెక్టర్ నిఖిల, ప్రభుత్వ ప్రభుధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ లు సీఎం కేసీఆర్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మెడికల్ కళాశాలకు శంఖు స్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులతో సంక్షిప్తంగా సీఎం కేసీఆర్ ముచ్చటించారు. అక్కడి నుంచి కలెక్టర్ కార్యాలయ ఆవరణ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సాయంత్రం 5 గంటలకు చేరుకున్నారు. అధ్యక్ష ఉపన్యాసం స్థానిక ఎమ్మెల్యే చేశారు. మరో నిమిషం పాటు విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఉపన్యసించారు. తదనంతరం సీఎం కేసీఆర్ దాదాపు 35 నిమిషాల పాటు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, కోడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ సీటులో కలెక్టర్ నిఖిలను కూర్చోబెట్టి ఆశీర్చనం చేస్తున్న సీఎం కేసీఆర్, ఇతర ప్రముఖులు



నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్

## ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

**కొందుర్గు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :**

మండల కేంద్రంలో గల ఎల్లమ్మ తల్లి దేవతకు మంగళవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో సప్రాదాయ పద్ధతిలో ఘనంగా బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా గీతా కార్మికులు వారి వృత్తి పరమైన సంప్రదాయ వేషదారణ ధరించి గటం ఎత్తుకొని పోతురాజుల విన్యాసాలు ముందువెళ్లగా దేవాలయానికి చేరుకొని అమ్మవారికి సాకా పోసి మొక్కుబడిని తీర్చుకున్నారు. ఆనంతరం మహిళమణులు బోనాలు ఎత్తుకొని ర్యాలీగా వచ్చి అమ్మవారి చుట్టు ప్రదక్షణలు చేసి భోనంలో నుంచి నైవేధ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆదిలక్ష్మీ, వైఎస్ ఎంపీపీ రాజేష్‌పేట్, గౌడ సంఘం నాయకులు లక్ష్మయ్యగౌడ్, రాములుగౌడ్, జగదీశ్వర్‌గౌడ్, విలేకరి కృష్ణయ్యగౌడ్, అమృతయ్యగౌడ్, ఈశ్వరయ్యగౌడ్, నందీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య అధికారిపై చర్యలు తీసుకుంటాం

**-పశువైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అంజిలప్ప**



విలేకరులతో మాట్లాడుతున్న పశువైద్యశాఖ జిల్లా అంజిలప్ప

**షాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య దినోత్సవానికి డుమ్మాకొట్టిన షాబాద్ పశువైద్య అధికారిపై చర్యలు తీసుకుంటామని పశువైద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అంజిలప్ప తెలిపారు. స్వాతంత్ర్య దినోత స్వాన్ని పట్టించుకోని పశువైద్యాధికారి అనే శీరి క్షపై సోమవారం ప్రభాతవార్తలో రావడంతో పశువైద్యశాఖ ఏడీ విజయ్‌కుమార్‌లతో కలిసి మంగళ వారం షాబాద్ పశువైద్యశాలను సందర్శించారు. ఈసందర్భంగా హాజరు రిజిస్టర్‌ల ను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... షాబాద్ పశువైద్యురాలు డాక్టర్ స్రవంతి విధులకు హాజరుకాకున్నా స్వతంత్ర్య దినోత్సవం రోజున హాజరు రిజిస్టర్‌లో సంతకం చేసిందన్నారు. ఆసుపత్రి సిబ్బందిని నుంచి పూర్తి సమాచారాన్ని తీసుకున్నట్టు తెలిపారు. శాఖ డైరెక్టర్ పశువైద్యశాఖ డైరెక్టర్ రాంచెందర్‌రావు ఆదేశాల మేరకు వైద్యురాలు స్రవంతికి మెమో జారీ చేసుకున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్లక్ష్యం చేయడంతో పాటు ఉన్నత అధికారులను సైతం తప్పుదోవ పట్టించడంపై తీవ్ర చర్యలుంటాయన్నారు. వైద్యురాలిపై గతంలో సైతం రైతుల నుండి చాలా ఫిర్యాదు వచ్చాయన్నారు. వైద్యురాలి స్రవంతి వివరణ తీసుకుని శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంబడి రేగడిదోస్వాడ వైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించనున్న సిఎం కెసిఆర్

**-భారీ ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని సిఎం కెసిఆర్ బుధవారం మధ్యాహ్నం 3గంటలకు విచ్చేసి ప్రారంభిస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో నిర్మించిన జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభిస్తున్నందున అన్ని ఏర్పాట్లు సిద్దం చేశారు. నూతన కలెక్టరేట్‌లోని పలు శాఖల విభాగాల కార్యాలయాలను సిద్దం చేశారు. సిఎం రాక సందర్భంగ భారీ ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. బహిరంగ సభ వేదిక, ప్రాంగణాన్ని సిద్దం చేశారు. అన్ని ఏర్పాట్ల విషయంపై జిల్లా కలెక్టర్ హరీశ్ మంగళవారం సందర్శించి సమీక్షించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సందర్శించి పోలీసుబందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. డిసిపి సందీప్, పలువురు పోలీసు ఉన్నతాధికారులు కూడ సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగ విధులు నిర్వహించాలని కలెక్టర్ హరీశ్ సూచించారు. సిఎం విచ్చేస్తున్నందున పోలీసులు మంగళవారం సాయంత్రం రిహర్సల్స్ నిర్వహించారు. నూతన కలెక్టరేట్ ప్రారంభించటానికి సిఎం కెసిఆర్ విచ్చేస్తున్నందున మంత్రి మల్లారెడ్డి,కలెక్టర్ హరీశ్,జిల్లా ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్‌రావు, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు, సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్రలు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించిన తరువాత సిఎం కెసిఆర్ బహిరంగసభలో పాల్గొంటున్నందున జిల్లా పరిధిలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు తెలిపారు.



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగ ఏర్పాట్లు జరిగిన దృశ్యం



ప్రారంభోత్సవం తరువాత బహిరంగసభ కోసం వేధిక, సభాప్రాంగణం ఏర్పాట్లు జరిగిన దృశ్యం

## మునుగోడు ఉప ఎన్నికల భయంతోనే కొత్త పింఛన్లు

**-బిజెపి నేత తల్లోజు ఆచారి**

**ఆమనగల్లు, ఆగస్టు16, ప్రభాతవార్త:**

రానున్న మునుగోడు ఉప ఎన్నికను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం కొత్త ఫించన్ల పంపిణికి శ్రీకారం చుట్టిందని జాతీయ ఓబిసి కమీషన్ సభ్యుడు, బిజెపి జాతీయ నేత తల్లోజు ఆచారి అన్నారు. ఫించన్ల కోసం దరఖాస్తు పెట్టుకుని మూడేళ్ళు దాటినా పట్టించుకోని సిఎం కెసిఆర్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ఉప ఎన్నిక భయం పట్టుకుని ఆగస్టు 15న కొత్త ఫించన్లను మంజూరు చేశారని ఆచారి ఎద్దేవా చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ ఛాంబర్‌లో మంగళ వారం చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, బిజెపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తల్లోజు ఆచారి మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ది లేదన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ లబ్ది కోసం సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలకు తెరా లేపుతారని, ముఖ్యమంత్రి జిమ్మికులను విశ్వసించే పరిస్థితులలో తెలంగాణ ప్రజానీకం లేరన్నారు. కొత్త ఫించన్ల కోసం లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే పదొవంతు కూడా మంజూరు చేయలేకపోయారని, మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ఆచారి ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర పై జరిగిన దాడిని ఆచారి తీవ్రంగా ఖండించారు. బిజెపి లభిస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే టిఆర్ఎస్ గూండాలు, రౌడీలు బౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ మోసపూరిత ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఆమనగల్లు సందబావి-తలకొండపల్లి రోడ్డు విస్తరణకు 32కోట్లు, ఆమనగల్లు మున్సిపాలిటీలో మిషన్ భగిరథ పనులకు 37 కోట్లు, సెంట్రల్ లైటింగ్ జాతీయ ఓబిసి కమీషన్ హోదాలో పలుకుబడి ఉపయోగించి నిధులు మంజూరు చేయించినట్లు ఆయన వివరించారు. దీనిపై కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బహిరంగ చర్చకు రావాలని ఆచారి సవాలు విసిరారు. రాజకీయ లబ్ది కోసం ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అసత్యపు ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు గోరటి నర్సింహ్మా, శ్రీకాంత్‌సింగ్, చెన్నకేశవులు, విక్రమ్‌రెడ్డి, దుద్దు కృష్ణయాదవ్, కృష్ణయ్య, రాంరెడ్డి, రవిరాథోడ్ తదితరులు ఉన్నారు.



ఆమనగల్లులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేత ఆచారి

## న్యాయం జరిగే వరకు పోరాడతాం : బాధితులు

**-బాధితకుల మద్దతుగా చైర్మన్**

**నాగారం ఆగస్టు16,ప్రభాతవార్త :**

లక్ష్మీనగర్ ఇంటిస్థలం యాజమానులు మాకు న్యాయం చేయాలని నాయకులను అధికారులను కోరారు.నాగారం మున్సిపల్ పరిధిలోని 4వ.వార్డు లక్ష్మీనగర్ కాలనీ ప్లాట్స్ యజమానులు హౌజింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి హాజరైనారు.గతంలో లక్ష్మీనగర్ సభ్యులకు ఇంటి స్థలాన్ని అమ్మి ఇప్పుడు యజమానుల రక్తసంబంధీకులు నకిలీ పత్రాలను సృష్టించి బాధితలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని చైర్మన్ దృష్టికి తీసుకోచ్చారు.చైర్మన్ సానుకూలంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానన్నారు.లక్ష్మీ నగర్‌లో ఇంటి నిర్మాణం పర్మిషన్ ఇంటి నెంబర్లు ఇప్పించాలని కాలనీ వాసులు చైర్మన్‌ను కోరారు.ఈ విషయంపై కమిషనర్‌తో మాట్లాడి ఇంటి నెంబర్లు పర్మిషన్లు తప్పకుండా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.లక్ష్మీనగర్ కాలనీ పార్కు అభివృద్ధిలో భాగంగా కాలనీ రోడ్డు మంచినీరు,భూగర్భ డ్రైనేజీ,విద్యుత్‌దీపాలు,తదితర సమస్యలను పరిష్కరించాలని చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... లక్ష్మీనగర్ స్థలంలో ఇంటి నిర్మాణ పర్మిషన్ ఇంటి నెంబర్ ఇస్తే మున్సిపాలిటీ ఆదాయం పెరుగుదలకు సహకరిస్తామని బాధితులు కమిషనర్,చైర్మన్‌లకు తెలిపారు.బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగేవరకూ మద్దతుగా ఉంటామని బిజెపి సీనియర్ నాయకుడు మాజీ జడ్పిటిసి మునిగంటి సురేష్,బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్,బుద్ధవరం వేణుగోపాల్,హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధన్,వివేక్ కుమార్,పవన్ కుమార్,రాధాకృష్ణ,మూర్తి,పాపిరెడ్డి,అంజిరెడ్డి,రమేష్ బాబు,మోహల్ సుజిదిన్,గోపాల కృష్ణ,తిరుపతి రెడ్డి,జీవరత్నం,జయలక్ష్మి,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

## చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

**- రోదిస్తున్న మృతుని కుటుంబ సభ్యులు**

**-ఆన్‌లైన్ లోన్‌యాప్స్ కారణం కావచ్చంటున్న బంధువులు**

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడి మృతదేహాన్ని డిఆర్ఎఫ్,ఎన్డిఆర్ఎఫ్,ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంగళవారం బయటకు తీసారు.మృతున్ని నాగర్‌కర్నూల్ జిల్లా,తూడూరు మండలం,హెత్మకూరు గ్రామానికి చెందిన సింగిరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి(19)గా గుర్తించారు.మృతుడు ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ గ్రామంలోని తన అమ్మమ్మ బుచ్చమ్మ ఇంటి వద్ద ఉంటూ మంగల్‌పల్లిలోని భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మోదటి సంవత్సరం చదువుతున్నాడు.కాగా సోమవారం ఉదయం చెరువుతూము పైనుండి ఒ యువకుడు చెరువులో దూకినట్లు ఒ మహిళా 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంలో పోలీసులు వెంటనే చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది.ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో మంగళవవారం ఉదయం బోట్లు,స్విమ్మర్లతో గాలింపుచర్యలు చేపట్టి ఎట్టకేలకు మృతదేహాన్ని చెరువులోనుంచి వెలికితీసారు.చెరువుతూము వద్ద లభ్యమైన సెల్‌ఫోన్,బస్‌పాస్ ఆధారాలతో ప్రాథమికంగా ఎస్. విష్ణువర్దన్‌రెడ్డిగా నిర్ధారణకు వచ్చినప్పటికి మృతదేహం లభ్యమయ్యేవర కు కొంత సదిగ్దం నేలకొంది.విష్ణువర్దన్‌రెడ్డి ఆత్మమత్యకు ఆన్‌లైన్ లోన్ యాప్స్ కారణమవచ్చని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు.ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సైదులు తెలిపారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత కమిషనర్ వాణిరెడ్డికి సన్మానం



**నాగారం ఆగస్టు16,ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గంలో ప్రతిభ చూపిన నాగారం మున్సిపల్ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డికి ఉత్తమ కమిషనర్ అవార్డును మంత్రి చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ హరీష్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డును అందుకున్న వాణిరెడ్డి, డీఈ రఘులను పాలకవర్గం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ఉద్యోగంలో నిరంతరం కష్టపడి పని చేస్తే మంచి గుర్తింపుతో పాటు అవార్డులు కూడా వస్తాయని తెలిపారు. కమిషనర్ వాణిరెడ్డికి అవార్డు రావటం నాగారం మున్సిపాలిటీకి గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ ఉపసర్పంచ్,నాయకులు



బాబగూడ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, శామీర్‌పేట మాజీ ఉపసర్పంచు, పలువురు బిజెపిలో చేరిన దృశ్యం,పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పి.మోహన్‌రెడ్డి, బుద్ది శ్రీనివాస్, పలువురు నాయకులు

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

బాబగూడ గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు, శామీర్‌పేట మాజీ ఉపసర్పంచు, పలువురు యువకులు బిజెపిలో చేరారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామానికి చెందిన నాయకులు కాసాల వెంకటేశగౌడ్, శామీర్‌పేట మాజీ ఉపసర్పంచు కె.భాగ్యమ్మ, పలువురు మరి కొందరు నాయకులు, యువకులు టిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపిలో చేరారు. మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి ఆధ్వర్యంలో బిజెపిలో చేరికల కార్యక్రమం జరిగింది. సుమారు 40మంది వరకు టిఆర్ఎస్ నాయకులు, బిజెపిలో చేరారు. జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు పి.మోహన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వంగరి హృదయ్‌కుమార్, మండల బిజెపి అధ్యక్షులు కైరయాదగిరి, ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్‌రావు, మండల ఉపాధ్యక్షులు డి.పవన్‌గౌడ్, ఎస్.లక్ష్మణ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సిఎం దిష్టిబొమ్మ దగ్ధం



అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

జనగామ జిల్లాలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బంది సంజయ్ పాద యాత్ర చేస్తున్న తరుణంలో బిజెపి నాయకులపై టిఆర్ఎస్ నాయకులు దాడి చేయటాన్ని ఖండిస్తూ శామీర్‌పేట మండల బిజెపి నాయకులు అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎం దిష్టి దగ్ధం చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎం దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దగ్ధం చేశారు. బిజెపి నాయకులపై టిఆర్ఎస్ నాయకులు దాడులు చేయటం దారుణమని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి, ఎస్.మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వంగరి హృదయ్ కుమార్, మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్‌రావు, పవన్‌గౌడ్, లక్ష్మణ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున తరలిరావాలి

### -టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్

**మేడ్చల్, ఆగస్టు 16, ప్రభాతవార్త ః** సీఎం కేసీఆర్ చేతుల మీదుగా నేడు చేపట్టబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమా నికి మేడ్చల్ టీఆర్ఎస్ నేతలు అధిక సంఖ్యలో తరలివెళ్లాలనిటీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ కోరాడు. మంగళవారం మేడ్చల్ ఆయన మాట్లాడుతూ శామీర్‌పేటలో అదునాతనంగా నిర్మించిన భవణాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబా టులోకితీసుకురావడానికి నేడు సీఎం ప్రారంభిస్తున్నారని తెలిపాడు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లాలని కోరాడు.

## మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

**యాచారం, ఆగస్టు 16 ప్రభాతవార్త**

దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమ అనంతరం గ్రామ సర్పంచ్ దూస రమేష్ ఆధ్వర్యంలో పూర్వపు సర్పంచ్‌లు, ఎంపిటిసిలుగా సేవలందించిన అయ్యాలపు పరీక్షలు రెడ్డి, కటికపల్లి వెంకటమ్మ, బైకని యాదమ్మ, బొక్క నారాయణరెడ్డిలను ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధిలో వారి సేవలకు గుర్తింపుగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిర్మల శ్రీధర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీని వాస్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామపెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.



మాజీ ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్ దూస రమేష్

# ఉత్సాహంగా సాముహిక జాతీయగీతాలాపన



అన్నోజిగూడ బ్రిడ్జి వద్ద స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.



తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారిన జాతీయగీతాలపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పాల్గొన్న వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు,సిబ్బంది



జగ్గంగూడలో విద్యార్థుల ర్యాలీ, జాతీయ గీతాలపన కార్యక్రమం,పాల్గొన్న ఎంపిపి, సర్పంచు, ఉపసర్పంచు,నాయకులు, పాఠశాల విద్యార్థులు, తదితరులు

### అన్నోజిగూడలో

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు పోచారం మున్సిపల్ అన్నోజిగూడ బ్రిడ్జి వద్ద స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొన్నారు. దాదాపు 500 మందికి పైగా జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నట్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కొరకు పోరాడిన యోధులను స్మరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి. కొండల్‌రెడ్డితో పాటు కమిషనర్ ఎ. సురేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్. శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్లు సిహెచ్. రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు గౌరీ శంకర్, నాయకులు నర్రీ కాశయ్య, బద్దం జగన్‌మోహన్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, చిన్న నర్సింహులు గౌడ్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి, బొక్క బుచ్చిరెడ్డి, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### శామీర్‌పేట ఉమ్మడి మండలంలో

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగ మంగళవారం ఉదయం 11.30గంటలకు శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ గీతాలపన కార్యక్రమం జరిగింది. అంతా ఒకేసారి ఆ సమయానికి ఎక్కడి వారు అక్కడే ఉండి జాతీయ గీతాలపన కార్యక్రమంలో పాల్గొన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దొంగల మైసమ్మ చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారిన ఉదయం 11.30గంటలకు జాతీయ గీతాలపన కార్యక్రమం జరిగింది. దీనిలో మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు ఆర్.పూజభరత్‌సింగ్, పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.సురేశ్, టి.హరిబాబుగౌడ్, తూంకుంట మున్సిపాల్టీ టిఆర్ఎస్‌అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వీరారెడ్డి, ఎం.శంకర్, రాజు, ప్రణయ్ బిల్‌కలెక్టర్ ఎన్.మహేశ్, సిబ్బంది, మరి కొందరు నాయకులు తదితరులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు.

శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో జాతీయ గీతాలపన కార్యక్రమం జరిగింది. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో జీనియస్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. జాతీయగీతాలపన కార్యక్రమం జరిగింది. 75సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల సందర్భంగ జాతీయ జెండాలతో ర్యాలీ విద్యార్థులు నిర్వహించి దేశభక్తిని చాటారు. దీనిలో ఎంపిపి వి.హరికమురళీగౌడ్, సర్పంచు సిహెచ్ విష్ణువర్దన్‌రెడ్డి, ఉపసర్పంచు బుద్ది శ్రీనివాస్, వార్డుసభ్యులు జహంగీర్, పలువురు నాయకులు, జీనియస్ గ్రామర్ స్కూల్ చైర్మన్ జె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ జె.కల్పనారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు. శామీర్‌పేట మండల కేంద్రంలోని మినీస్టేడియంలో క్రీడాపోటీలు నిర్వహించారు. దీనిలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిడిఓ జి.వాణి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఉదయం 11.30గంటలకు జాతీయ గీతాలపన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో

**మేడ్చల్, ఆగస్టు 16, ప్రభాతవార్త ః** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటిలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు పట్టణంలోని 44 వ జాతీయ రహదారి పక్కన వివేకానంద కూడలిలో విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ దీపి కనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, కమిషనర్ అహ్మ ద్‌సఫీ ఉల్లా, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పాల్గొన్నారు.

### నాగారంలో

**నాగారం ఆగస్టు16,ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసు కుంది. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగారం మున్సి పాలిటీలో జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ సామూహిక గీతాలాపన కార్యక్రమం రాచకోండ కమిషనరేట్ కీసర పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం రాం పల్లి చౌరస్తాలో 11 :30 గంటలకు కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పి.రఘువీర్ రెడ్డి, ఎస్ఐ జగన్ రెడ్డి, చైర్మన్, వైస్ చైర్మన్ ,మున్సిపల్ కమిషనర్ ,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, స్థానిక సెరినిటి పాఠశాల విద్యార్థులు, కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు ,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



స్వతంత్రభారత వజ్రోత్సవాలలో భాగంగా ఘట్‌కేసర్ బైపాస్ చౌరస్తాలో నిర్వహించిన సాముహిక జనగణమన గీతాలాపానలో పాల్గొన్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, ఎంపిటిసి శోభారాణి, కౌన్సిలర్లు, నాయకులు (ప్రభాతవార్త-ఘట్‌కేసర్)



మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన జాతీయ గీతాలాపన



నాగారంలో జరిగిన జాతీయ గీతాలాపన కార్యక్రమ దృశ్యం

# గ్రామాభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి: సర్పంచ్

### -గ్రామసభలో సమస్యల వెల్లువ

**ఘట్‌కేసర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా వివిధ కాలనీల నుంచి ప్రజలు హజరై స్థానిక సమస్యలను తెలియజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సభలో పలు సమస్యలపై చర్చించి అవసరమైన తీర్మాణాలు చేశారు. సర్పంచ్ బైరు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో హరితహారం, మిషన్‌భగీరథ, పారిశుద్యం, ప్లాస్టిక్ నిషేధ ం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించారు. వెంకటాదిటౌన్‌షిప్‌పేజ్-1 కాలనీలో ప్లాస్టిక్ కవర్లు పారేస్తున్నారని, రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బందులు పడుతున్నామని, జిఓ 58, 59 కింద క్రమబద్ధీకరించాలని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. పద్మావతి, రుద్ర కాలనీల్లో వీధిలైట్లు లేవని, డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, రేషన్‌కార్డులు, ఓటర్‌గుర్తింపు కార్డులు లేక సమస్యలు వస్తున్నాయని తెలిపారు. పిజేఎస్ కాలనీలో రోడ్లు సరిగ్గా లేవని కోతుల మెదను నివారించాలని, చెత్తను శుభ్రం చేయాలని కోరారు. స్మశానవాటిక లోపల అపరిశుభ్రత నెలకొందని పారిశుద్య చర్యలు తీసుకోవాలని కోరగా ప్రాథమిక పాఠశాలలో మరమ్మత్తులు చేయాలని హెచ్ఎం గ్రామసభ దృష్టికి తెచ్చారు. నారపల్లి-కొర్రెముల రోడ్డు అధ్వాన్నంగా తయారై ప్రమాదాలు జరుగుతున్నాయని తాత్కాలికంగా మరమ్మత్తు పనులు చేపట్టి గుంతలను పూడ్చాలని కోరారు. అనంతరం సర్పంచ్ రమాదేవి, గ్రామకార్యదర్శి శోభారాణిలు మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, జిపిలో నిధుల కొరత ఉందని ప్రాధాన్యత ప్రకారం పనులు చేపడుతామని, ప్రజలు తమ ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్దికి సహకరించాలని కోరారు. సభలో ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, వార్డుసభ్యులు మంద స్వామిదాస్, బండ్లగూడెం వాణీగౌడ్, పులకంటి సంయుక్త, బైరు లక్ష్మణ్‌గౌడ్, రడమల్ల బోజిరెడ్డి, బిలకంటి స్వాతి, కోఆప్షన్ సభ్యులు అల్వాల వెంకటేశ్, పంచాయతీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



చౌదరిగూడ గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ రమాదేవి

## గ్రామాల్లో ఘనంగా జాతీయ గీతాలాపన



ఘణాపూర్‌లో జాతీయగీతాన్ని ఆలపిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయగీతాన్ని సాముహికంగా ఆలపించారు. ఎదులాబాద్, చౌదరిగూడ, ఘణాపూర్, మర్రిపల్లిగూడ, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామకార్యదర్శులు, పోలీసులు, నాయకులు, విద్యార్థులు జనగణమనను ఆలపించారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన చౌరస్తాలో జాతీయ జెండాలను చేతబూని జైహింద్, భారత్‌మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. సరిగ్గా ఉదయం 11:30 గంటలకు అన్ని చోట్ల సాముహికంగా జాతీయ గీతాన్ని పాడి దేశభక్తిని చాటారు. ఈకార్యక్రమంలో సర్పంచులు బైరు రమాదేవి రాములుగౌడ్, కాలేరు సురేశ్, బద్దం గోపాల్‌రెడ్డి, నిరుడి గీతా శ్రీనివాస్, చిలుగూరి మంగమ్మసాయిలు, ఎంపిటిసిలు కందుల సరళ కుమార్, గట్టగల్ల రవి, పులకంటి భాస ్కర్‌రెడ్డి, నిరుడి రామారావు, ఎస్ఐలు ధనంజయ, శివకృష్ణ, గ్యానెందర్‌రెడ్డి, రామునాయక్, గ్రామకార్యదర్శులు ఉష, శోభారాణి, మధు, లింగారెడ్డి, శ్రీనివాస్, ఉపసర్పంచులు, వార్డుసభ్యులు, ద్వాక్రామహిళలు, నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో విఆర్ఎల నిరవధిక సమ్మె



**తలకొండపల్లి ఆగస్టు16,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా వీఆర్ఏలు గత 23 రోజులుగా చేస్తున్న నిరవధిక దీక్షకు మద్దతుగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య కందుకూరి జగన్ హాజరై మాట్లాడుతూ...సిఎం కెసిఆర్ అసెంబ్లీలో విఆర్ఎలకు ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వీఆర్ఏ జేఏసి ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కానుగుల వెంకటయ్య ,ప్రజాసంఘాల సమన్వయ కన్వీనర్ గుమ్మడి కురువయ్య, వీర్ఎల సంఘం మండల అధ్యక్షుడు రమేష్, సభ్యులు మల్లేష్, రమేష్, పెద్దయ్య, ఎల్లయ్య, బాలయ్య, లింగయ్య, సంతోష, ప్రేమలత, హేమలత, ఈరమ్మ, మంజుల ,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారులకు మరింత దగ్గరవడమే లక్ష్యం

నాగారం ఆగస్టు16,ప్రభాతవార్త : డాన్యూబ్ హోమ్, అన్ని ఇంటి ఇంటీరియల్ మరియు మెరుగుదల అవసరాల కోసం ప్రముఖ వన్ స్టాప్ రిటైల్ సొల్యూషన్, హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో సరికొత్త షోరూమ్ జాతీయ బ్యాడ్మింటన్ జట్టు, పుల్లెల గోపిచంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాన్యూబ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అడెల్ సజన్ మాట్లాడుతూ...మేము అందించే ఉత్పత్తులు సేవల శ్రేణి లేదా మా ఆదర్శప్రాయమైన కస్టమర్ సేవ విషయానికి వస్తే మేము ఎల్లప్పుడు కస్టమర్ సెంట్రిక్ విధానాన్ని అనుసరిస్తాము. ఇనార్బిట్ మాల్‌లోని కొత్త షోరూమ్ మాకు మరింత చేరువయ్యేలా చేస్తుంది. మా షోరూమ్‌లోకి వెళ్లే కస్టమర్‌లు ఉత్సాహంగా ఉంటారని నేను విశ్వసిస్తున్న అన్నారు.

## సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలి

**అక్కన్నపేట, అగస్టు 16, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు ఈనెల 17న బుధవారం సిద్దిపేటలో నిర్వహించడం జరుగుతుందని మహాసభలను విజయవంతం చేయాలని అ పార్టీ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ పిలుపునిచ్చారు. అక్కన్నపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతి రేక విధానాలను అవల ంభిస్తున్నాయన్నారు. సభలో జిల్లా నూతన నాయక త్వాన్ని ఎన్నుకుంటారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలన్నారు.

## పదో తరగతిలో మండల టాపర్‌కు ప్రశంస పత్రం

**చిన్నకోడూరు, అగస్టు 16, ప్రభాతవార్త :** మండలంలో పదో తరగతి పరీక్షల్లో టాపర్‌గా నిలిచిన శివానికి సిద్దిపేట పట్టణంలోని ఎన్జీవో భవనంలో సోమవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ ప్రశంస పత్రం అందించారు. చిన్నకోడూరు చెందిన చెరుకు శివాని స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చి మండల టాపర్‌గా నిలిచింది. దీంతో శివానికి మంత్రి హరీష్‌రావు, జడ్పీ చైర్మన్ వేలే టీ రోజాశర్మ చేతుల మీదుగా ప్రశంస ప్రతం అందించి అభినందించారు. కా ర్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవ చేస్తే సమాజం గుర్తింపునిస్తుంది

### -బదిలీపై వెల్లిన ఎస్సైని సన్మానించిన జడ్పివైస్ చైర్మన్

**నందిగామ ఆగస్టు16,ప్రభాతవార్త :** సమాజ వికాసంలో పోలీసుల పాత్ర ప్రశంసించదగినదని, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సేవలందించే పోలీసులను సమాజం గుర్తిస్తుందని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. గత రెండేళ్లుగా నందిగామ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించిన ధనుంజయ్ కేశంపేట పోలీస్ స్టేషన్‌కు ఎస్‌హెచ్‌ఓగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య ఆధ్వర్యంలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పివైస్ చైర్మన్ మాట్లాడుతూ...ప్రజలకు వచ్చే ప్రతి చిన్న సమస్యకు పరిష్కార మార్గం చూపె కేంద్ర బిందువుగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య పని చేస్తున్నారన్నారు. ఆయన అధీనంలో ఎస్సైగా పని చేసిన ధనుంజయ్ మండలంలో తల్లో నాలుకలా...ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను పట్టిష్ట పరచడంలో ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య మాట్లాడుతూ....మంచి క్రమశిక్షణ కలిగి ఇటు పోలీస్ స్టేషన్లో అటూ బయట ప్రపంచంలో ఎస్సై ధనుంజయ్ నిరాండంబరునిగా ఉండేవారన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది పోలీస్ సిబ్బంది వృత్తిలో నిల దోక్కుకొనిలా, లా అండ్ అర్డర్‌లో పని చెసేలా ప్రోత్సహించేవారని అన్నారు. నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...శాంతి భద్రతలనం కాపాడడంలో ఎస్సై రాత్రి పగలు తెడా లేకుండా శ్రమించారని, చెడు వ్యవసనాలకు అలవాటు పడిన ఎంతోమంది యువతను జాగృతం చేసి వారి జీవితాలకు బంగారు భవిష్యత్‌ను ఇచ్చి పోలీస్ వృత్తికి వన్నె తెచ్చారని ప్రశంసించారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎస్సై ధనుంజయ్‌కు అభినందనలు తెలుపుతూ పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఎస్సై ధనుంజయ్ మాట్లాడుతూ...ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజమని విధి నిర్వహణలో తనకు చెదోడువాదోడుగా ఉండి సహకరించిన సర్కిల్ ఇన్స్‌పెక్టకు, పోలీస్ సిబ్బందికి ,ప్రజాప్రతినిధులకు, మీడియాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వెడుకలో ఎఎస్సై గోపాల్, పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లిన ఎస్సై ధనుంజయ్‌ను సన్మానిస్తున్న పోలీస్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు

## ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**జగదేవ్‌పూర్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** బిజెపి నాయకులపై, కార్యకర్త లపై దాడి చేయడం కెసిఆర్ నియంత పాలనకు నిదర్శనమని బిజెవైఎం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్ అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. బండి సంజయ్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్, కిసాన్‌మోర్చ జిల్లా కార్యదర్శి మన్నె శ్రీనివాస్, మర్కుక్ మండల అధ్యక్షుడు రమేష్, బిజెవైఎం నాయకులు హరికృష్ణ, గణేష్, యాదగిరి, పోల్‌రాజ్, కృష్ణ, తిరుపతిరెడ్డి, శేఖర్, కర్ణాకర్‌రెడ్డి, కుమార్, అశోక్ పాల్గొన్నారు.

### రోగులకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యం

శామీర్‌పేట ఆగస్టు16,ప్రభాతవార్త : ఊబకాయం యొక్క నాన్-ఇన్వాసివ్ ట్రీట్‌మెంట్ కోసం అల్యూరియన్ బెలూన్ సిస్టమ్ ప్రోగ్రామ్‌తో సహకరించిన తెలంగాణ రాష్ట్రంలో మొదటి మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ లకడికాపూల్ యూనిట్‌కు చెందిన డాక్టర్ రామిరెడ్డి అని గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్ ప్రకటించింది. అల్యూరియన్ బెలూన్ ట్రీట్‌మెంట్ అనేది గ్యాస్ట్రిక్ బెలూన్ పరికరాన్ని కలిగి ఉన్న సమగ్ర విధానం ద్వారా దీర్ఘకాలిక బరువు తగ్గడానికి మద్దతుగా రూ పొందించబడిన సంపూర్ణ బరువు తగ్గించే ప్రక్రియ అల్యూరియన్ గ్యాస్ట్రిక్ బెలూన్ రోగులకు కోరికలను తగ్గించడానికి మరియు బరువు తగ్గడానికి శక్తిని ఇస్తుంది. రోగులకు కేవలం 16 వారా ల్లో సగటున 10-15శాతం శరీర బరువు తగ్గడానికి ఈ చికిత్స సహాయపడుతుందని వెల్లడించింది.

## పొలంలోనూ జాతీయ గీతాలాపన

**గజ్వేల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** వజ్రోత్సవాల్లో భాగంగా ఉదయం 11.30 గంటలకు జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్‌చౌరస్తా రాజీవ్ రహదారిపై విద్యార్థులతో పెద్దఎత్తున మానవహారంలా నిల్చొని ఎక్కడి వాహనాలు అక్కడే ఆపివేసి జెండా వందనంచేశారు. అలాగే ఎన్‌టిఆర్ విగ్రహంతోపాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, జన సమూహం ఉన్న చోట గీతాలాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో వివిధ ప్రధాన కూడళ్ల వద్ద మైక్ సౌండ్ ఏర్పాటుచేసి 11.30 గంటలకు గీతాలాపన చేశారు. అలాగే గజ్వేల్-ప్రజ్ఞా పూర్ మున్సిపల్ శివారుల్లో ఉన్న వ్యవసాయ భూముల్లో నాట్లు వేస్తున్న మహిళలు జెండా వందనం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొ ద్దీన్, కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మికనకయ్య, సరితతో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**నంగునూర్, అగస్టు 16, ప్రభాతవార్త:** మండలపరిధిలోని గట్ల మల్యాల గ్రామంలో బండి రాజయ్య, శంకర్, అనారోగ్యంతో ఇటీవల మృతి చెంద డంతో విషయం తెలుసుకున్న మాజీ ఎఎంసి చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి అదేశాల మేరకు మంగళ వారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ.5 వేల చొప్పున అర్థిక సహాయం అందించారు. అయన వెంట వైస్ ఎంపిపి రేణుక వేణుగోపాలచారి, ఉన్నారు.

## గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం

**తొగుట, అగస్టు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని విఠల్ లింగాపూర్ గీతా పారిశ్రామి క సహకార సంఘం ఎన్నిక మంగళవారం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా అల్వాల కృష్ణస్వామిగౌడ్, ఉపాధ్యక్షులుగా చేపూరి సత్యనారాయణగౌడ్, డైరెక్టర్లుగా అల్వాల యాదగిరిగౌడ్, కొండ రామచంద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శిగా చేపూరి చంద్రాగౌడ్, కోశాధికారిగా చేపూరి నర్సింలుగౌడ్, ప్రచార కార్యదర్శిగా చేపూరి మురళిగౌడ్, సలహాదారులుగా చేపూరి పాపాగౌడ్, అల్వాల నర్సింలుగౌడ్, కొండ మల్లేశంగౌడ్, కొండ స్వామిగౌడ్, కొండ మల్లేశంగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యార్థుల భవిష్యత్తును ప్రోత్సహించనుంది

శామీర్ పేట ఆగస్టు16,ప్రభాతవార్త : అయోటెరోనా న్యూజిలాండ్ యొక్క అతిపెద్ద తృతీయ సంస్థ మరియు తృతీయ విద్యను అందించే ప్రపం చంలోని అతిపెద్ద సంస్థలలో ఒకటైన టె పుకెంగా-న్యూజిలాండ్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ స్కిల్స్ అండ్ టెక్నాలజీ తన కొత్త అంతర్జాతీయ విద్యా వ్యూ హాన్ని ప్రకటించింది. ఢిల్లీలోని న్యూజిలాండ్ హైకమిషన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో టె పుకెంగా ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ లియోన్ డి డబ్ల్యూ ఫోరితో సహా పలువురు ప్రముఖులు, అకోంగా (అభ్యా సకులు)లకు అత్యంత విలువైన భవిష్యత్తును సృష్టించడానికి మరియు అ యోటెరోవా న్యూజిలాండ్ అత్యుత్తమ అంతర్జాతీయ విద్యా, మరియు ప్రపంచ అనుసంధానాన్ని ప్రోత్సహించడానికి సంస్థ యొక్క వ్యూహాన్ని వెల్లడించారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ


సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే.

**కొందుర్గు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేశారు. మంగళవారం మండల పరిషత్ హాల్‌లో అయోధ్యపూర్ తాండకు చెందిన కె.చాందికి రూ.3లక్షలు, ముట్పూరుకు చెందిన శ్రీకాంత్‌కు 60వేలు, చంద్రమ్మకు 60వేలు, రామచంద్రారెడ్డికి 32వేలు, విశ్వనాథ్‌పూర్‌కు చెందిన రాజేశ్‌కుమార్‌కు 16వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డిలతో పాటు సర్పంచి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ

**తాండూరు టౌన్ ఆగస్టు16,ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. బంకట్ లాల్ నంద కిషోర్ పర్తాని ఆర్థిక సహాయంతో దినేష్ పర్థాని చేతుల మీదుగా విద్యార్థులకు బూట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సార్డా మాట్లాడుతూ.. విద్యాదానం మహాదానం అని మారుమూల గ్రామాలలోని పేద విద్యార్థులకు అన్ని రకాల సహాయ పడాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచ్ అధ్యక్షుడు బ్రిజ్ మోహన్ బూబ్, కార్యదర్శి కిషన్ గోపాల్, రాధి, అరుణ్ కుమార్ సార్డా, జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సార్డా, జాతీయ కన్వనర్ కుంజ్, బిహారీ సోని, సూర్య ప్రకాష్ సోమని, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## విఆర్‌ఏల నిరవధిక సమ్మెకు సిఐటీయూ మద్దతు


సమ్మెలో పాల్గొన్న సిఐటీయూ నాయకులు

**బొంరాస్‌పేట్, ఆగస్టు16ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ తహసీల్దార్ కార్యలయం ముందు ఇరవై మూడు రోజులుగా విఆర్ఏలునిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్ధతు తెలిపిన సిఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు బుస్స చంద్రయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విఆర్ఏలు గత ఇరవై మూడు రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని అన్నారు. సమ్మె ప్రభావంతో గ్రామాల్లో అనేక సమస్యలు ఏర్పాడుతున్నాయని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చడంలో విఆర్ఏల పాత్ర ప్రధానమైందన్నారు. వారి న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ మండల అధ్యక్షులు వెంకటయ్య, విఆర్ఏల సంఘం నాయకులు మేకల మోహన్, రాములు, వెంకట్‌రాములు, నర్సమ్మ, పుష్పమ్మ, బాలమణి, శాంతయ్య, రాములు, వెంకటయ్య, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపిటిసి, సర్పంచ్‌ను బిజెపిలోకి ఆహ్వానించిన ఎంపిపి


ప్రతాప సింగారం మాజీ ఎంపీటీసీ సంజయ్ గౌడ్‌ను బీజేపీలోకి ఆహ్వానించే నిమిత్తం కలిసిన ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతాప సింగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బాషగల్ల సంజయ్ గౌడ్‌ను రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షుడు, మండల పరిషత్ అధ్యక్షుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి బీజేపీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ప్రతాప సింగారం మాజీ ఎంపీటీసీ అయిన బాషగళ్ల సంజయ్ గౌడ్‌తో పాటు వారి తల్లి గారు అయిన బాషగళ్ల అండాలును బీజేపీ పార్టీలో చేరాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఇందుకుగాను మాజీ ఎంపీటీసీ సభ్యుడు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కాగా ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఇటీవలనే టీఆర్ఎస్ పార్టీని వీడి త్వరలో బీజేపీలో చేరనున్న దృష్ట్యా తనతో పాటు బీజేపీపట్ల సానుకూలంగా ఉన్న నాయకుల తో గ్రామాల వారిగా చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. మండలంలో బీజేపీని అధికార టీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్‌కు దీటుగా సంస్థగతంగా బలోపేతం చేయడంపై ఎంపీపీ దృష్టి సారించినట్లు తెలిసింది. మాజీ ఎంపీటీసీని ఆయన నివాసంలో కలిసిన వారిలో ఎంపీపీతో పాటు నాయకులు కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, బేల సురేశ్ తదితరులున్నారు.

### కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం

-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్


కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**పెద్దేముల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిఎం కేసిఆర్ పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గోపాల్, తట్టెపల్లి యంపిటిసి శంకర్, కార్యకర్త నర్సిమలును పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా మండల సమస్యలను సిఎంకు విన్నవించేందుకు వెళదామని అనుకుంటే పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసారని అన్నారు. ప్రజా హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తోందని, రాబోయే ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అక్రమ అరెస్టులను చేయించడం సిగ్గుచేటని విమర్శించారు.

### సురక్షితమైన బ్యాంకింగ్ పై అవగాహన

నాగారం ఆగస్టు16,ప్రభాతవార్త : భారతదేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలైన సందర్భాన్ని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా ప్రజల్ని, సురక్షితమైన బ్యాంకింగ్ అలవాట్లను అభ్యసించడానికి ప్రోత్సహించే విజిల్ ఆంటి అనే కొత్త ప్రచారాన్ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రకటించింది. ఇది ప్రజలు తమ గోప్యమైన బ్యాంకింగ్ సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని కోరే బ్యాంక్ యొక్క ప్రసిద్ధ మూహ్ బంద్ రఖో అనే ప్రచా రానికి విలువని చేకూరుస్తుంది. కథనాయిక అనురాధ మీనన్ విజిల్ ఆంటీగా సురక్షితమైన బ్యాంకింగ్ కోసం చేయాల్సి నవి చేయకూడని పనులపై అవగాహన కల్పించినున్నట్లు వెల్లడించింది.

# సిఎం కెసిఆర్ సభకు తరలిన ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ శ్రేణులు


పూడూరు మండలం మన్నేగూడనుండి ర్యాలీగా వెళ్లుతున్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు


బహిరంగసభకు వెళ్ళుతున్న నాయకులు.


సిఎం పర్యటనకు బయలుదేరిన నాగులపల్లి గ్రామ టిఆర్ఎస్ శ్రేణులు


వికారాబాద్‌లోని సిఎం సభకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లిన చేవెళ్ల నియోజకవర్గ నాయకులు రమణారెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి, మాణిక్యరెడ్డి, వెంకటేశం గుప్తా, ఎన్ను జంగారెడ్డి, వైస్ ఎంపిపి శివప్రసాద్, ఎంపిటిసి రవీందర్‌రెడ్డి, బ్యాగరి నర్సింలు, పొట్ట దయాకర్ తదితరులు (చేవెళ్ల – ప్రభాతవార్త)


వికారాబాద్‌లోని సిఎం కెసిఆర్ సభకు బషీరాబాద్ మండల నుండి భారీగా తరలివెళ్లిన నాయకులు కార్యకర్తలు

**పూడూరు మండలంలో**

**పూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు పూడూరు మండలం నుండి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీఎత్తున కదిలి వెళ్లాయి. ఎంపిపి పూడుగుర్తి మల్లేశం, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అద్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీసంఖ్యలో వాహనాలు మన్నేగూడ చౌరస్తాకు చేసుకున్నాయి. డప్పు చప్పుళ్ళ, బ్యాండు మేళాల మధ్య మన్నేగూడ చౌరస్తానుండి భారీగా ర్యాలీగా వెళ్లారు. అంతకు ముందు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి మన్నేగూడ అతిథి గృహానికి చేరుకొని బహిరంగ సభకు వెళ్లే విషయమై పార్టీ నాయకులతో చర్చించారు, ఈ కార్యక్రమంలో జడ్పీడీసీ మేఘమాల, పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి, మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, సర్పంచులు ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్, అంజనేయులు, పాపయ్య, మండల టీఆర్ఎస్ పార్టీ రాంరెడ్డి, పి నర్సింహ్మారెడ్డి, వి నర్సింహ్మారెడ్డి, టి రాజేందర్, భాస్కర్‌రెడ్డి, వితలయ్య, అమీర్అలీ, సిహెచ్‌నర్సిం హ్మా, రమేష్‌గౌడ్, జాహెద్, దయానంద్‌గౌడ్, ఖదీర్, శంకరయ్యగౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో**

**బొంరాస్‌పేట్, ఆగస్టు16ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ భవనంతోపాటు పలు అభివృద్ధి పనుల ప్రారంభం అనంతరం నిర్వహించే బహిరంగసభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వస్తున్న సందర్భంగా బొంరాస్‌పేట్ మండలంలోని వివిధ గ్రామాల నుండి టీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్ళారు. తుంకిమెట్ల చౌరస్తా, మెట్లకుంట చెక్‌పోస్టు దగ్గర పార్టీ మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి కార్యకర్తల వాహనాలకు జెండా ఊపి సభకు పంపించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి నారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, నేహ్రూ నాయక్, వివిధ గ్రామాల ఎంపిటీసిలు, సర్పంచ్‌లు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సిఎం కేసిఆర్ బహిరంగ సభకు పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు భారిగా తరలివెళ్ళారు. వివిధ గ్రామాల నుంచి బస్సులలో, ఆటోలలో, వివిధ వాహనాలలో టిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్ళారు. మండల కేంద్రంలోని ఆయా గ్రామాల కార్యకర్తలు, శ్రేణులు మండలపార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అధ్వర్యంలో బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడలేని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

# ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన


కద్మూరులు భారతదేశ చిత్రపటంగా ఏర్పడ్డ పాఠవాల విద్యార్థులు


మంబాపూర్‌లో సాముహిక గీతాలాపన చేస్తున్న దృశ్యం

**పూడూరు మండలంలో**

**పూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామ జిల్లా పరిషత్తు, ప్రాథమిక పాఠశాలల అద్వర్యంలో మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఆజాదీక అమృత్ మహోత్సవంలో భాగంగా పాఠశాల విద్యార్థులు త్రివర్ణ పతాకాలను చేతబూని గ్రామంలోని వీధుల్లో నినాదాలుచేస్తూ ర్యాలీగా బయలుదేరి బస్‌స్టాండ్ సమీపంలో భారతదేశ చిత్రపటంగా ఏర్పడి సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు మాట్లాడుతూ ఎందరో మాహాను భావుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్య దినోత్సవమని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సంపత్, రాంప్రసాద్, అనూష, సాయికుమార్, హరీష్, సునీత, పంచాయతీ కార్యదర్శి రుమానా, గ్రామ పెద్దలు అమీర్అలీ, అబ్జల్, పోచయ్య, శ్రీశైలం, సురేష్, యాది, సల్లావుద్దీన్, వెంకటయ్య, సాయన్నగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, యాదగిరి, అంగన్‌వాడీ కార్యకర్తలు వినోద, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో మంగళవారం సాముహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు మండలంలోని ఆయా గ్రామాలలో సాముహిక జాతీయ గీతాలాపన కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణలర్పించిన మహనీయులను స్మరిస్తు వారి ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామిగా నిలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. స్వాతంత్ర పోరాట యోధుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. 75వ స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనివిని ఎరుగని రీతిలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణలో సాముహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించారు.

**కొడంగల్‌లో**

**కొడంగల్ రూరల్, ఆగస్టు, 16 (ప్రభాతవార్త):** సీఎం కేసీఆర్ పిలుపుతో చేపట్టిన సామూహిక జాతీయ గీతాలాపన విజయవంతంగా పూర్తయింది. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించిన సామూహిక గీతాలాపనలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఉషారాణి, కమీషనర్ నాగరాజు, ఎంపీడీవో పాండు, పీఏసీఎస్ చైర్మన్‌లు కే.శివకుమార్‌గుప్త, విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్ మధుయాదవ్, రమేశ్‌బాబు, టీటీ రాములు, భాస్కర్, రాజేందర్, మొగులయ్య, మురారివశిష్ట, జయతీర్థచారి తదితరులు పాల్గొన్నారు. సామూహిక గీతాలాపన సందర్భంగా ఎక్కడివారక్కడే నిలిచిపోయి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రవైట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


కొడంగల్‌లో సాముహిక జాతీయ గీతాలాపన నిర్వహిస్తున్న దృశ్యం

## టిబి వ్యాధి నివారణకై జాగ్రత్తలు తీసుకోవాలి


పరిక్షలు జరుపుతున్న సూపర్‌వైజర్‌రాజునాయక్

**దోమ. ఆగష్టు 16 ప్రబాతవార్త :**
టిబి వ్యాదిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిబి హెల్త్ సూపర్‌వైజర్ రాజు నాయక్ తెలిపారు. మంగళవారంనాడు దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామములో టిబి క్యాంపునిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిబి వ్యాదితో ఎంతో మంది చనిపోతున్నారని, ఈ వ్యాదిపైప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, తెమడ, సాయంత్రం జ్వరంరావడం, ఆకలి బరువుతగ్గడం, వంటి లక్షణా లు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పరిక్షలు జరుపుకొని మందులు వాడితె తగ్గిపోతుందని అన్నారు. మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, పౌష్టికాహారం కోసం ప్రతినెల 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మందులు వాడకంపై నిర్లక్ష్యం చెస్తే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. 2025 నాటికి టిబి వ్యాదిని పూర్తిగా నిర్ములించుటకు పనిచేయడం జరుగు తుందని తెలిపారు. గ్రామములో 10 మంది దగ్గర శాంపుల్ తీసుకోవడం జరిగిందని అన్నారు.

## దోమలో వాజ్‌పేయి వర్ధంతి


పూలమాలలు వేస్తున్న బిజెపి నాయకులు

**దోమ. ఆగష్టు 16 ప్రబాతవార్త :**
మాజి ప్రదాని అటల్‌బిహారి వాజ్‌పేయి భారతదేశంలో విప్లవాత్మక మార్పులు చేశారని బిజెపి ఓబిసి జిల్లా అధ్యక్షులు మేకల యాదయ్య, మండల బిజెపి అద్యక్షులు శేరిరాంరెడ్డి అన్నారు. మంగళవారంనాడు దోమ మండల కేంద్రంలో మాజి ప్రదాని అటల్‌బిహారి వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఆయన పోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాజ్‌పేయి బ్రహ్మచారిగా ఉంటు దేశసేవకు ఎంతో కృషి చేశాడ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రదానకార్యదర్శి మల్లేశం, బిజెవైయం అధ్యక్షులు నర్సిములు, పాండయ్య, యాదగిరి, శ్రీశైలం, పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో మమ్మల్ని ఆపలేరు

**మొయినాబాద్ ఆగష్టు 16, ప్రభాతవవార్త :**
కబర్దార్ టీఆర్ఎస్ గుండాలార కబర్దార్ అంటు మొయినాబాద్ మండలంలో కేంద్రంలోని చౌరస్తాలో కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, బీజేపి కార్యకర్తల పై రాలు విసిరిన వారు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు, ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షుడు మామిడి మధుసుదన్ మాట్లాడుతూ వారు మాట్లాడుతూ బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి జంజేయ్ కుమార్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర 3డో విడుతలో భాగంగా వరంగల్ జనగామ జిల్లాలో కోనసాగుతున్న సమయంలో తేరాస గుండాలు యాత్ర పై చేసిన రాళ్ల దాడిని ఖండిస్తు మొయినాబాద్ మండల కేంద్రం చౌరస్తాలో కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశామన్నారు, మేము నిరసన తెలుపుతుండగా టీఆర్ఎస్ పార్టీ నాయకులు మమ్మల్ని పోలీసులతో అరెస్టుచేయించి పోలీస్టేషన్‌కు తరలించారు, ఆ కార్యక్రమంలో జిల్లా నాయకులు పి. ప్రభాకర్ రెడ్డి, మండల ఉపాద్యాక్షుడు రాజుసాగర్, కోశాధికారి ప్రభుయాదవ్, ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, కార్యదర్శి గుమ్మాల సీతారాం రెడ్డి, ఒబిసి అధ్యక్షుడు అశోక్ యాదవ్, బిజెకెఎమ్ అధ్యక్షుడు లక్ష్మిపతి యాదవ్, బిజెవైఎమ్ అధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాద్యాక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, మహేందర్ ముధిరాజ్, నవీన్ రెడ్డి, కావాలి ప్రవీణ్, శివకుమార్, రవిందర్ రెడ్డి, ప్రవీణ్ గూడురు, శ్రీకాంత్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు,



## బండి సంజయ్‌పై దాడి..సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం


ఘట్‌కేసర్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 16, ప్రభాతవార్త:**
ప్రజాసంగ్రామయాత్ర నిర్వహిస్తున్న బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు బండి సంజయ్‌పై టిఆర్ఎస్ కార్యకర్తల దాడికి నిరసనగా ఘట్‌కేసర్‌లో బిజెపి నాయకులు సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పట్టణంలో నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ జరిపారు. బండి సంజయ్ యాత్రపై టిఆర్ఎస్ గుండాలు దాడి చేసి బిజెపి కార్యకర్తలను గాయపరిచారని, యాత్ర ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. సిఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు ఆదేశాలతో టిఆర్ఎస్ కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేసీఆర్ రాచరిక పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, జిల్లా కార్యవర్గసభ్యులు ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, ప్రధానకార్యదర్శులు గుండ్ల రామతీర్థ, కొటగిరి ప్రభంజన్‌గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, నాయకులు వీరేశం, సిద్దిరాజు పాల్గొన్నారు.

## పలువురు నాయకుల ముందస్తు అరెస్టు

**తాండూరు టౌన్ ఆగస్టు16,ప్రభాతవార్త :**
ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపాలేరని పలువురు నాయకులు పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా వస్తున్న సిఎం కెసిఆర్ వస్తున్నందున ముందస్తుగా కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...తాండూరు నియోజకవర్గానికి గత ఎన్నికలలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని చిప్పి తాండూరు ప్రాంతానికి అన్యాయం చేశారని ఈ జుటా మాటల ముఖ్యమంత్రిని అడ్డుకునే ప్రయత్నంలో పోలీసుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు.


ముందస్తు అరెస్టు అయిన వివిధ పార్టీల నాయకులు

# నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి వాజ్‌పేయి

**షాద్‌నగర్ మండలంలో**

**షాద్‌నగర్, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి నీతి నిజాయితీలతో రాజకీయాలను నిర్వహించి ప్రతిఒక్క రాజకీయ నాయకుడికి ఆదర్శంగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి మాజీ ప్రధాని అటల్‌బిహార్ వాజ్‌పేయ్ గారని బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని నాల్గువ వర్ధంతిని పురస్కరించుకొని షాద్‌నగర్‌పట్టణంలోని ముఖ్యకూడలీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... బీజేపీ పార్టీ మార్గదర్శకులుగా మాతృభూఇ కోసం తన జీవితాన్ని అంకింతం చేసి ప్రపంచానికి భారత శక్తిని చూపించిన మహనీయుడు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వంశీకృష్ణ, ఎంకనోళ్ల వెంకటేష్, బోయ కురుమయ్య, మల్చారం మురళీ, హరీష్, శ్రీనివాస్ చారి, శ్రీకాంత్‌యాదవ్, హన్మంత్, మణికంఠ, శివకృష్ణ, మోహన్‌సింగ్, లష్కర్‌నాయక్, దోడల వెంకటేష్, సుధాకర్ అప్ప, నర్సింహాయాదవ్, అగ్గి ప్రవీణ్, బోయ ఆశోక్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**యాచారం మండలంలో**

**యాచారం, ఆగష్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన యాచారంలో మంగళవారం భారత మాజీ ప్రధాని, భారత రత్న అవార్డు గ్రహీత అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ పాదయాత్రపై టిఆర్ఎస్ గుండాల దాడికి నిరసనగా మండల బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం పగడాల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో**

**కందుకూరు, అగస్టు 16, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో బిజెపి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రదాని అటల్ బిహారీ వాజ్‌పాయి వర్ధంతి వేడుకలను నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హజరైన బిజెపి రాష్ట్ర నాయకులు ఎల్మటి దేవేందర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతు దివంగత నేత అటల్‌బిహారీ వాజ్‌పాయ్ జాతి ఐఖ్యతకోసం శ్రమించారన్నారు. ప్రధానిగా నాయకునిగా తనదైన ముద్రవేశారని మృదు స్వబావి నిఖచ్చిగా వ్యవహరించి ప్రజల మన్ననలు పొందారన్నారు. ప్రధానిగా దేశ కీర్తిని ఇనుమడింప జేశారని కొనియాడారు. అ మహనీయుని స్పూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి ముందుకు సాగాలని అశయాల సాదనకు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రంలో సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు మంద పాండు, జంగారెడ్డి, సత్య నారాయణరెడ్డి, సుదాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.


కందుకూరు మండలంలో జరిగిన అటల్ బిహారీ వాజ్‌పాయి వర్ధంతి వేడుకలు


వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు